# కర్నూలు | నంద్యాల వార్త

16 ఫిబ్రవరి 2023 గురువారం పేజీలు 4


## స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

: జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

: కర్నూలు మరియు నంద్యాల జిల్లాల అధికారుల హాజరు




**కర్నూలు, ఫిబ్రవరి, 15, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించడానికి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని ప్లానింగ్ సెక్రెటరీ విజయ్ కుమార్ జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులకు వివరించారు. బుధవారం స్టాంటన్‌పురంలోని కర్నూలు కన్వెన్షన్ హల్ నందు స్పందన మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లానింగ్ సెక్రెటరీ విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదరికాన్ని ప్రధానంగా తరిమికొట్టడంతో పాటు అన్ని రంగాల్లో పురోగతి సాధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల యొక్క అవసరాలకు ప్రభుత్వం ఇచ్చే సమాధానమే స్పందన కార్యక్రమం అని అన్నారు. స్పందనకు వచ్చిన ప్రతి అర్జీని అధికారుల వైపు నుంచి కూడా ఆలోచించి పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సాముున్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా మన దగ్గరికి రావడం జరుగుతుందని వారి యొక్క సమస్యలను మనకు తెలుపుతున్నారు. వాటిని పరిష్కరించేటప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం ఇవ్వాలని అన్నారు. నాణ్యతతో పరిష్కరిస్తే ఆ సమస్య మరల రాదని ఆయన అన్నారు. స్పందన కార్యక్రమంలో ఎక్కువ శాతం రెవెన్యూ కు సంబంధించి పాస్ పుస్తకాలు కావాలని, భూములు కొలతలు వేయించాలని, ఆన్లైన్లో నమోదు చేయించాలని కోరుతూ ఎక్కువగా వస్తూ ఉంటాయన్నారు. నంద్యాల జిల్లా సచివాలయాలలోని మహిళా పోలీసులు, హెల్త్ వర్కర్స్ వీరందరూ ప్రజల మధ్యనే తిరుగుతూ ఉంటారని వారికి ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి కావలసినవి చూడవలసిన బాధ్యత కూడా సచివాలయ సిబ్బందిపై ఉంటుందన్నారు.

2లో

## వేసవిలో తాగునీటి ఎద్దడి రానివొద్దు..!

- ఆర్‌బికె యూనిట్‌గా శనగలు కొనుగోలు చేయాలి..
- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- అధికారులు ఫుల్.. ప్రజాప్రతినిధులు నిల్..
- ప్రధాన సమస్యలు ప్రస్తావించని జడ్పీటిసి సభ్యులు..
- మొక్కుబడిగా జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం..

కర్నూలు జిల్లా పరిషత్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లా ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సూచించారు. బుధవారం కర్నూలు జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశం జడ్పీ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. 1,2,4,7వ స్థాయి సంఘాల సమావేశాలను జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన, 3వ సంఘం శిరివెళ్ల జడ్పీటిసి, వైస్ చైర్‌పర్సన్ దిల్షాద్ ముజఫర్‌నాయక్, 6వ సంఘం సమావేశం హొళగుంద జడ్పీటిసి కురువ బొజ్జమ్మ అధ్యక్షతన నిర్వహించారు. 5వ సంఘం సమావేశం పగిద్యాల జడ్పీటిసి పి.దివ్య అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ వై.పాపిరెడ్డి మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా వరా ్షలు సంవృద్ధిగా కురుస్తున్నాయని, వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో చాలా చెరువులు షెటర్ల వద్ద నీరు వృధా అవుతున్నాయని, తక్కువ ఖర్చుతో కూడుకున్నవి కనుక వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. రైతులు పండించిన పప్పుశనగను ఆర్‌బికే యూనిట్‌గా తీసుకుని కొనుగోలు చేయాలని చెప్పారు. వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే సబ్సిడీ యంత్రాలను రైతులు వంద శాతం వినియోగించుకునేలా చూడాలని, ఉత్సహం ఉన్న రైతులను ఎంపిక చేసి అందజేయాలన్నారు. ఐటిడిఎ అధికారులు ప్రతి సమావేశానికి హాజరై చెంచు గిరిజనుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రత్యేకించి కొత్తపల్లి మండలంపై దృష్టి సారించాలని సూచించారు. దళితులకు భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఆదోని మండలంలో ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. జగనన్న కాలనీల్లో బోర్లకు కరెంటు కనెక్షన్ ఇవ్వడంలో ఆ శాఖ అధికారులు చొరవ చూపాలని అన్నారు.







### మల్లన్నకు.. పట్టు వస్త్రాలు సమర్పణ..

శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని ఐదవరోజున బుదువారం సాయంత్రం రాష్ట ప్రభుత్వం తరుపున రాష్ట ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రలను సమర్పించారు. ఈ సమర్పణ కార్యక్రమంలో నంద్యాల నియెజక వర్గ ఏంపి పోచాబ్రహ్మనందరెడ్డి కూడా పాల్గోన్నారు.కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్య నిర్వహణాదికారి ఎస్.లవన్న,మండలి సభ్యులు,ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు,వేదపండింతులు,తదితరులు మంత్రికి మరియు ఏంపికి స్వాగతం పలికారు.. ఆలయ ప్రవేశం చేసి స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. సంప్రదాయాన్ని అనుసరించే రాష్ట ప్రభుత్వం ఏటా మహశివరాత్రి మరియు దసరా మహోత్సవాలలోనూ శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను అనవాయితీగా సమర్పిస్తోంది.



శ్రీగిరిక్షేత్రం ఇలకైలాసం.అష్టదశ జోతిర్లింగ స్వరూపుడు బ్రమరాంబా సమేత మల్లికార్జునుడి మహశివరాత్రి బ్రహ్మోత్సవ సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.ఆలయం విధ్యుత్ దీపకాంతులతో దేద్విపమానంగా వెలుగులు విరజిమ్ముతుంది.తరలివచ్చే భక్తులకు స్వాగత తోరణాలతో ఆహ్వానం పలుకుతున్నాయి.మల్లన్న క్షేత్రం ఐదు రోజుల నుండి ఆద్యాత్మిక వైభవంతో భక్తులను పరవశింపజేస్తుంది.శ్రీస్వామిఅమ్మవార్లకు రాష్ట్రా ప్రభుత్వంచే పట్టు వస్త్రాల సమర్పణ చేయడం అనవాయితి.క్షేత్రంలో భక్తులను రంజిపజేసే సాంస్కృతిక కార్యక్రమాలతో సందండి నెలకోన్నది.ఎక్కడ చూసిన శివనామస్మరణం మారుమ్రొగుతుంది. భక్తులు అష్టకష్టాలతో నల్లమల్ల అడవుల గుండా కాలినడకన మల్లన్న చెంతకు చేరుకుంటున్న భక్తులు హరహర మహదేవ శంభోశంఖరా అంటూ మల్లన్నకు చేరువన చలువ పందిళ్లలో సేదతీరుతున్నారు

• వివరాలు 2లో

# అంబరాన్నంటుతున్న..

# మల్లన్న సంబరాలు..!

శ్రీశైలంప్రాజేక్టు, ప్రబాతవార్త :



సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు రావణ వాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహదేవి అలంకార మండపంలో రావణ వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రదాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.





ఎంతో పేరేన్నికగన్న ప్రసిద్ధ శైవక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర దేవస్థానం భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా స్వామివార్లు ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రంగా బాసిల్లుతోంది.ఈనెల 17వ తేది నుండి 21వ తేది వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.యాగంటి క్షేత్రం నంద్యాల,కర్నూలు జిల్లాల్లో చాలా ప్రసిద్ధిచెందింది.ప్రసిద్ధిచెందిన ఆలయం ఇక్కడ ఉన్న నందీశ్వరునికి దేశవ్యాప్తంగా ప్రచారం ఉంది.యాగంటిక్షేత్రంలో ప్రధాన ఆలయంలో శ్రీ ఉమామహేశ్వరులు లింగాకృతిలో దర్శనమిస్తారు.తొలుత ఈ ఆలయంలో శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్మాణం చేపట్టారు.అయితే వెంకటేశ్వరస్వామి విగ్రహంలో చిన్న లోపం ఉన్నందున స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించలేదని స్వయంభుగా ఆ చుట్టుప్రక్కలనే ఉమామహేశ్వరస్వామివార్లు ఉన్న స్వామివార్లను తీసుకునివచ్చి ఆలయంలో ప్రతిష్ఠించారని ఒక కథ ప్రచారంలో ఉంది.లోపభూయిష్టమైన శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండపైనే సహజసిద్ధంగా ఉన్న గుహలో ఇప్పటికి ప్రతిష్ఠించి దర్శించుకుంటున్నారు.ఇక్కడ ఉన్న పుష్కరిణిలోకి నీరు నందినోటి నుంచి ప్రవహిస్తుంటుంది.

బనగానపల్లె, ప్రభాతవార్త:

• వివరాలు 2లో



- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వసిద్ధం
- అంగరంగ వైభవంగా కార్యక్రమాల నిర్వహణ



# కోర్కెలను తీర్చే ఇలవేల్పు..

# యాగంటి ఉమామేశ్వరులు..!

## రాష్ట ప్రజలను మోసం చేసిన.. వైసీపీ తరిమికొట్టండి

- రెఫరెండంకు మీరు సిద్ధమా : సీపీఐ రాష్ట కార్యదర్శి



**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని మోసగాడు ముఖ్యమంత్రి అంటూ సీపీఐ రాష్ట కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నంద్యాలలో సీపీఐ కార్యాలయంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రంగనాయుడు, బాబాఫకృద్దీన్, ప్రసాద్, సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. కర్నూలులో న్యాయరాజధానిగా చేస్తానని ప్రకటించి నేడు వెనక్కు తగ్గడం ఎంత వరకు సమంజసమంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మభ్యపెట్టి విశాఖపట్టణాన్ని రాజధానిగా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యం మనసులో పెట్టుకుని మూడు రాజధానలంటూ ప్రజలను మభ్యపెట్టిన మోసగాడు ముఖ్యమంత్రి అంటూ ఆరోపించారు. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా అంటూ పేర్కొన్నారు. నీకు చిత్తశుద్ధి ఉంటే రాజధాని ఎక్కడ ఉండాలో రెఫరెండం పెట్టి ప్రజల ఆమోదం తీసుకో లేదా ఎన్నికలల్లో మూడు రాజాధానులంటూ ప్రకటించి ఎన్నికలు నిర్వహించు నీవు గెలిస్తే నీ మాటకు కట్టుబడి ఉంటామని సీపీఐ రామకృష్ణ పేర్కొన్నారు. అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉంటే ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచు ్చ పెట్టి అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి తీరు ఉందని ఆరోపించారు. రెఫరెండంకు మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అదానీ వ్యవహారం పార్లమెంటులో రచ్చరచ్చ అవుతూ ఉంటూ ఈ ముఖ్యమంత్రి ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉన్నాడని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కూడా ధ్వజమెత్తాడు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదానికి మద్దతు పలుకుతూ దేశాన్ని తాకట్టు పెట్టాడంటూ ఆరోపించారు. సమావేశంలో గుర్రాల సోమన్నతోపాటు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 19 ఆసుపత్రులకు నోటీసులు జారీ

- సుమారుగా 112 ఆసుపత్రులు రిజిష్టర్ చేసుకోలేదు
- ఆసుపత్రుల వివరాలతో రిజిస్ట్రేషన్ అవసరం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

2లో



**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టరు డా.మనజీ జిలాని సామూన్ చేపట్టిన ప్రత్యేక ప్రణాళికల ద్వారా జిల్లాలో అందరికి వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు ..

# అంబరాన్నంటుతున్న.. మల్లన్న సంబరాలు

**తరువాయి..** రెయింబవళ్లు అలుపెరుగక శివస్వాములు నడక దారిన ఆద్యాత్మిక బావంతో ఇరుముడిని తలపై ఉంచుకోని పరుగుపరుగున తరలివస్తున్నారు.మల్లన్నను మదినిం దారులా ఉంచుకోని తరలివచ్చే అశేష జనసంద్రానికి దేవస్థానం సౌకర్యాలను సమకూరుస్తుంది. కాలి నడకన వచ్చే వారికి కైలసద్వారం వద్ద అన్నప్రసాద వితరణలు,వైధ్యశిబిరాలు,మంచినీటి సౌకర్యం,సేద తీరేందుకు చలువ పందిళ్లు,దారి పోడవున స్వచ్ఛందంగా దాతలు పండ్లు,పలహారాలు తదితర విధాలుగా ముమ్మర ఏర్పాట్లు చేయడం జరిగింది.భక్తుల అవసరాలను,అక్కరలను తెలుసుకునేందుకు శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న పాదయాత్ర భక్తులను పలుకరిసూ్త ఏవైన లోపాలు ఉంటే సవరించే ప్రయత్నం చేయడం జరుగుతుంది.అదే విదంగా క్షేత్రంలో దైవదర్శనం,అన్నదాన వితరణ, వైధ్యసదుపాయాలు, లడ్డు ప్రసాదాల విక్రయాలు, భక్తులు సేదతీరే ప్రాంతాలు,త్రాగునీటి అవసరాలు తదితర వంటివాటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అదికార యం త్రాంగంను అప్రమత్తం చేయడం జరుగుతుంది. మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ఐదవ రోజైన బుదువారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించ బడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కలా్యణ కోసం జపాలు,పారయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యవాహనాలు, రుద్రహోమం,చండీహోమం,కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోష కాల పూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు,హోమాలు జరపించబడుతున్నాయి. ఈబ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా బుదువారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు రావణ వాహనసేవ జరిపించబడింది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో రావణ వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి.తరువాత శ్రీశైలక్షేత్ర ప్రదాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత ్సవంలో కోలాటం ,చెక్కభజన,రాజబటుల వేషాలు,జాంజ్‌పథక్,జానపద పగటి వేషాలు,గోరవనృత్యం, బుట్టబోమ్మలు, తప్పెటచిందు బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు,శంఖం,పిల్లన్నగ్రోవి తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం, గంగధర మండపం మీదుగా నంది మండపం,బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు కొనసాగింది.రావణ వాహణంపై దర్శనమిచ్చిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించుకోని నీరాజనాలు సమర్పించారు.గ్రామొత్సవంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అదికారులు, అర్చకస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గోన్నారు.





# కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు.. యాగంటి ఉమామహేశ్వరులు

**తరువాయి..** క్షేత్రంలో కాకులకు శాపం: యాగంటిలో కాకి కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.ఇందుకు సంబంధించిన కథ ఒకటి ప్రచారంలో ఉంది.పూర్వం ఈ ప్రాంతాన్ని దర్శించిన అగస్త్య మహర్షి అక్కడ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే బాగుంటుందని భావించారు.ఆయన విగ్రహాన్ని మొలుస్తుండగా చేతి బ్రొటనవేలికి గాయమైందటా.తన సంకల్పంలో లోపమేమో అనే సందేహం తలెత్తడంతో వెంకటేశ్వరస్వామి గురించి తపస్సు చేశాడటా.ఆ సమయంలో కాకులు ఆయన తపస్సుకు భంగం కలిగించడంతో అవి ఆ ప్రాంతంలో సంచరించకుండా నిషేధాన్ని విధిస్తూ శపించాడటా.ఈ కారణంగానే ఈ క్షేత్రంలో కాకులు కనిపించవని చెబుతారు.

**సహజసిద్ధమైన గుహలు:** యాగంటిక్షేత్రంలో సహజసిద్ధంగా ఏర్పడిన కొండగుహలు మనల్ని ఆశ్చర్యచరితులను చేస్తాయి.వెంకటేశ్వరస్వామి గుహలో అగస్త్య మహర్షి శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు.అక్కడ ఉన్న వెంకటేశ్వరుడు భక్తుల పూజలు అందుకుంటున్నారు.ఆ వక్కనే మరో గుహలో శ్రీ పోతులూరు వీరబ్రహ్మేం ద్రస్వామి తపస్సు చేసినట్లు ఆధారాలు ఉన్నాయి.అక్కడే బ్రహ్మంగారు శిష్యులకు జ్ఞానోపదేశం చేశారని ప్రసిద్ధి.దీనిని శంకర గుహ,రోకళ్ల గుహ అని కూడా అంటారు.యాగంటిక్షేత్రంలో భక్తులకు వసతి సౌకర్యాల కోసం కాటేజ్‌లు ఉన్నాయి.



చైర్మన్ తోట బుచ్చిరెడ్డి



ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి

**అగస్త్య పుష్కరిణి:** ప్రకృతిలో ఒడిలో పుట్టిన జలధార పర్వత సానువుల్లో నుంచి ప్రవహించి ఆలయ ప్రాంగణంలో ఉన్న అగస్త్య పుష్కరిణిలోకి చేరుతోంది.ఈ కోనేరులో అగస్త్య మహాముని స్నానమచరించిన కారణంగా అగస్త్య పుష్కరిణి అంటారు.ఏ కాలంలోనైనా పుష్కరిణిలో నీరు ఒకే మట్టంలో ఉండడం విశేషం.ఇందులోని నీటికి ఔషధ గుణాలు ఉన్నాయని స్నానమచరిస్తే సర్వరోగాలు నయమవుతాయని నమ్మకం.పుష్కరిణి నుండి ఆలయానికి వెళ్లడానికి మెట్ల మార్గం ఉంది.ప్రధాన గోపురం ఐదంతస్తులు కలిగి ఉంది.దీనిని దాటగానే రంగమండపం,ముఖమండపం వంటివి ఉన్నాయి.గర్భాలయంలో లింగరూపంపై ఉమామహేశ్వరుల రూపాలు ఉన్నాయి.శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రచించిన కాలజ్ఞానంలో యాగంటి బసవన్న రోజు రోజుకు పెరుగుతుందని రాశారు.

ఆలయానికి చేరుకునే మార్గాలు : ఈ యాగంటిక్షేత్రానికి చేరుకునే భక్తులు కర్నూలు నుంచి సుమారు 100కిలోమీటర్ల దూరంలో ఉంది.కర్నూలు,నంద్యాల,బనగానపల్లె నుంచి యాగంటిక్షేత్రానికి బస్సు సౌకర్యాలు ఉన్నాయి.

# జిల్లాలో 19 ఆసుపత్రులను నోటీసులు జారీ

**తరువాయి..** చేపట్టామని ఇందులో భాగంగా అనుమతులు లేని ప్రైవేట్ అసుపత్రులకు రిజిష్టర్ చేసుకొని ఆసుపత్రులకు నోటీసులు జారీచేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ పేర్కొన్నారు. జిల్లాలో డోన్ డివిజన్‌లోని బేతంచెర్లలో 5, నంద్యాలో 4, మరికొన్ని ప్రాంతాల్లో 10 ప్రైవేట్ ఆసుపత్రులకు నోటీసులు జారీచేశామన్నారు. నంద్యాల్లో క్రిటికల్‌కేర్ సెంటర్‌కు నోటీసులు జారీచేశారు. కారణమేమంటే భోజనం గ్రామానికి చెందిన మార్త్ల రఘునాథరెడ్డికి యాక్సిడెంట్ అయి క్రిటికల్‌కేర్ ఆసుపత్రిలో చికిత్సకోసం అధిక బిల్లులు వసూలు చేశారని సరైన వైద్యసేవలు అందించలేదని డిఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినప్పటికి బాధితుడికి న్యాయం జరగకపోవడంతో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టరు వెంటనే చర్యలు తీసుకోవాలని అదేశించడంతో వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని లేనిపక్షంలో జరిమాన విధిస్తామని నోటీసులు డిఎంఅండ్‌హెచ్‌ఓ జారీచేశారు. జిల్లాలో ఇంకా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్స కోసం వచ్చిన బాధితులపై అధిక సొమ్ము వసూలు చేస్తు పేద ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఫిర్యాదుల మేరకు జిల్లాస్థాయిలో అకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల గుర్తింపు కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా అన్‌లైన్‌లో చేయించుకోవాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కోసం ఈడాక్యుమెంట్లతో అన్‌లైన్‌లో సమర్పించాలి. ప్రైవేట్ ఆసుపత్రి భవనం సొంతమా, లేకా అద్దెనా దానిఇ సంబంధించిన వివరాలు ఎంతమంది డాక్టర్లు ఉన్నారు. వారు ఏపీ మెడికల్ కౌన్సిల్‌లో రిజి ష్టర్ అయిన సర్టిఫికెట్లతోను ఎఎన్‌ఎంలు, ల్యాబ్ అసిస్టెంట్లు, నర్సులు వారు చదివిన సర్టిఫికెట్ కాఫీలను అసుపత్రిలో పనిచేసే సిబ్బంది వివరాలను ఎన్ని నూతన పరికరాలు ఇన్‌ఫ్రాస్టక్చర్‌కు సంబంధించిన వివరాలు పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన వివరాలు, శానిటేషన్, మున్సిపల్ ట్రేడ్ లైసెన్సులు మున్సిపాలిటి నుంచి తెచ్చిన సర్టిఫికెట్‌లు, ఫైర్ సర్టిఫికెట్‌లు వంటి వాటిని అన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు ఏదైనా తక్కువగా ఉంటే అప్లికేషన్‌ను తిరస్కరించబడుతుంది. చాల జిల్లాల్లో చాల ప్రైవేటు అసుపత్రులు రిజిస్ట్రేషన్ చేసుకోకోక నడుపుతున్నారని ప్రజలు ఏవరైనా సమాచారం ఇవా్వలని ఆయన కోరారు.

# స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

**తరువాయి..** కర్నూలు జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధిలో 67 ఇండికేటర్స్ ఉంటాయని, వీటి మీద జిల్లా పర్ఫార్మెన్స్ అనాలసిస్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో 47 ఇండికేటర్స్ సచివాలయాల ద్వారా మానిటరింగ్ చేయబడుతుందన్నారు. ముఖ్యంగా స్పందనలో వచ్చినటువంటి అప్లికేషన్ నిర్ణీత కాలంలో పరిష్కరిస్తున్నారన్నారు. అలా కాకుండా నిర్ణీత కాలములో నాణ్యతతో పరిష్కరించడంతో వచ్చిన అప్లికేషన్ రీ ఓపెన్ కాకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో స్పందనకు సంబంధించి జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి, టీములు ఏర్పాటు చేసుకొని నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని చేయాలని జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. అనంతరం స్కూల్ ఎడ్యుకేషన్, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, నగర పాలక సంస్థ, సెర్ఫ్, పంచాయతీ రాజ్, పోలీస్, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉమ్మడి జిల్లాల జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, కర్నూలు నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, ఆదొని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అడిషనల్ ఎస్పీ డి.ప్రసాద్, ప్లానింగ్ డైరెక్టర్ సుదర్శనం, ఎస్డిజి స్టేట్ కోఆర్డినేటర్ విజయదుర్గ, ఎంఐయుడి డైరెక్టర్ రవీంద్ర బాబు, సిపిఓ అప్పల కొండ, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనికి మంచిపేరు తీసుకురావాలి

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ;** క్రీడాకారులు కబడ్డీ పోటీల్లో బాగా ఆడి ఆదోనికి మంచిపేరు తేవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత అన్నారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో జిల్లా పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు జిల్లా నగరిలో ఈనెల 21, 22, 23 తేదీల్లో జరగబోయే ఎస్‌జీఎఫ్ అండర్-14 కబడ్డీ పోటీలకు క్రీడాకారులు వెళ్తున్నారని చెప్పారు. జిల్లాస్థాయిలో ఎంపికై రాష్ట్రస్థాయిలో బాగా ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు రామన్న, నరసింహరాజు, ఆనంద్, గంగాధర, బాషా, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడి సమావేశాలతో సమస్యలు తీరెదెన్నడో..

: మండల సమావేశాలకు హజరు కాని అధికారులు
: సమావేశానికి సర్పంచులు డుమ్మా
: ప్రజా సమస్యలను పట్టించుకోని పాలకులు
: సంవత్సరాలు గడిచినా పల్లెల్లో తీరని సమస్యలు



**ప్యాపిలి పిభ్రవరి15(ప్రభాతవార్త):** మొక్కుబడిగా నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలతో సమస్యలు తీరెదెన్నడో అన్న సంశయాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మండల సర్వసభ్య సమావేశాలకు వివిధ శాఖల గైర్హాజరు, గ్రామ సర్పంచ్‌లు డుమ్మాలతో ప్రజల సమస్యలను పట్టించుకోని పాలకులతో సర్వసభ్య సమావేశాలు నామమాత్రంగా మారుతున్నాయి. సమావేశాలకు వచ్చిన కొంతమంది సభ్యులు ప్రస్తావించిన సమస్యలను వినడం గాలికి వదిలేయడం అధికారులకు తంతుగా మారిందని చెప్పవచ్చు. ప్యాపిలి మండల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాదాసీదాగా ముగిసింది. సమావేశానికి కొంతమంది అధికారులు గైర్హాజరు కాగా, పలు గ్రామాల సర్పంచులు సమావేశానికి రాకుండ డుమా్మలు కోట్టారు. మరి కోంత మంది ప్రజా ప్రతినిధులు వచ్చామా సంతకం పెట్టామా అన్న రీతిలో వ్యహరించారు. మొక్కుబడిగా నిర్వహించే సర్వసభ్య సమావేశాల నిర్వహణ వల్ల ప్రజా సమస్యలు తీరని సమస్యలుగా మారుతున్నాయి. మండలంలోని పశువైద్యశాలలు లేవని, ప్రభుత్వ వైద్యశాలకు భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారని, హుసేనాపురం, రాచర్ల, పెద్దపూజర్ల గ్రామాలలోని పశువైద్యశాలలకు తప్ప మిగిలిన పశు వైద్యశాలలకు భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు ప్రస్తావించారు. పశువైద్యశాలలకు ప్రభుత్వం భవనాలను నిర్మించాలని కోరారు. రామక్రిష్ణాపురం గ్రామంలో కరెంటు తీగలు గృహల మీద వేలాడుతున్నాయని పలుమార్లు పిర్యాదు చేసినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని ఉప సర్పంచ్ ధనుంజయశెట్టి తెలిపారు. వంకమట్టిపల్లె గ్రామంలో కరెంటు వంగిపోయిన ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదని, బోంచెర్వుపల్లె గ్రామంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పట్టి్ంచుకోవడం లేదని గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి, ఎంపిటిసి శేఖర్ విన్నవించారు. గ్రామాలలో నీటిట్యాంకులను శుభ్రం చేయడం లేదని, బ్లీచింగ్ పౌడరును చల్లడం లేదని, మూడు నెలలకోకసారి నిర్వహించే మండల సమావేశంలో ఎన్నిసార్లు సమస్యలను చెప్పినప్పటికి మార్పు రావడం లేదని, సమస్యలను పరిష్కరించని సమావేశాలను ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. వచ్చామా పోయామా అన్నరీతిలో కాకుండ సమస్యలను తీర్చండి సార్ అని ప్రజా ప్రతినిధులు అధికారులకు మొర పెట్టుకున్నారు. సమావేశానికి హజరు కొంతమందితోనే సమావేశాన్ని ముగించి పాలకులు చేతులు దులుపుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్పీపి గోకుల్‌లక్ష్మి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, డోన్ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ఎమ్పీడివో ఫజల్‌రహిమాన్, డిటి మారుతి, సర్పంచ్‌లు, ఎమ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ సాధనకై వాల్మీకులంతా ఐక్యంగా పోరాడాలి..!

**ఎమ్మిగనూరు ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఎస్టీ రిజర్వేషన్ సాధనకై వాల్మీకులంతా ఐక్యంగా పోరాడాలని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలువ శ్రీనివాసులు, బిజెపి నాయకులు డాక్టర్ పార్థసారథిలు పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని అజంతా ఫంక్షన్ హాల్ నందు వాల్మీకుల వనభోజన సమితి అధ్వర్యంల వాల్మీకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు తీతంగా పాలకుల మెడలు వంచి ఎస్టీ రిజర్వేషన్ సాధనకు ఉద్యమించాలని, ఐక్యమత్యంతోనే వాల్మీకుల సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకోసం ప్రతి వాల్మీకి రాజకీయాలకు అతీతంగా ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ కోసం సైనికుల్లా పోరాటాలు చేయాలని కోరారు. రాజకీయాలు కొందరికి మేలు జరగవచ్చు కానీ రిజర్వేషన్ వస్తే వాల్మీకి సమాజం లాభ పడుతుందన్నారు. ఇందు కోసం యువత ముందుకు రావాలన్నారు. ఈఏడాది లో సమస్య పరిష్కారం కాకపోతే మరో ఐదేళ్లు ఎవరు పట్టించుకోరన్నారు. రాయలసీమ జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న మన ఓట్లు మాత్రమే కావాలి, మన సమస్యలు మాత్రం వారికి పట్టవని తెలియచేశారు.అడిగితే బిక్షం..పోరాడితే వచ్చేది హక్కు..కావున దశలవారిగా పోరాటాలు చేయడానికి ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ సాధనకు ప్రతి ఒక్కరు నడుము బిగించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాల వారి కోసం బాటలు వేయాలని కోరారు. హిందుపురం పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి అంబిక లక్ష్మినారాయణ, తెలంగాణ సివిల్ సప్లైస్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, వాల్మీకి ఎస్టీ సాధన ఉద్యమ నేత పెనుగొండ ఈశ్వరయ్య,వాల్మీకి పెద్దలు పొగాకు రామచంద్ర, గుడిసె కృష్ణమ్మ, కౌతాలం ఉలిగయ్య, మాధవరం రఘవేంద్ర రెడ్డి, రామకృష్ణ, రంగస్వామి, కోటేకల్ లక్ష్మన్న, జగ్గాపురం చిన్న ఈరన్న తదితరులు పాల్గోన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన శైవక్షేత్రాలు

**బేతంచెర్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** మండలంలోని శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైయ్యాయి. ముక్కోటి దేవతలు ముచ్చటించిన ప్రాంతంగా చెప్పే శ్రీశ్రీశ్రీ ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయాన్ని,శ్రీ భోగేశ్వరస్వామి ఆలయాన్ని,కాశీవిశ్వేశ్వర ఆలయాన్ని,శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ ఈవో మద్దిలేటి,ఆయా ధర్మకర్తల మండలి ప్రతినిధులు శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు.ఈనెల 18వ తేది ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయానికి స్వామిఅమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఆర్‌ఎస్ రంగాపురం నుండి నందికోల సేవతో ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయానికి చేర్చడం జరుగుతుంది.అలాగే భోగేశ్వరస్వామి ఆలయానికి ఎంబాయి నుండి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను నందికోల సేవ నడుమ భోగేశ్వరస్వామి క్షేత్రానికి చేర్చడం జరుగుతుంది.19వ తేది ఆయా ఆలయాల్లో స్వామిఅమ్మవార్లకు నిత్య పూజాదులు నిర్వహిస్తారు.ఇదే రోజు తెల్లవారుజామున స్వామిఅమ్మవార్లకు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.20వ తేది సోమవారం రథోత్సవ కార్యక్రమం,మంగళవారం వసంతోత్సవం ఉత్సవమూర్తులను ఎంబాయి,ఆర్‌ఎస్ రంగాపురం గ్రామాల పొలిమేర చేరేంతవరకు నందికోలసేవ,గ్రామోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఆయా కార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొని స్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.18వ తేది రాత్రి ముచ్చట్ల నందు జబర్దస్త్ మ్యూజికల్ ఆర్కెస్ట్రా వారిచే సంగీత విభావరి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.18వ తేది నుండి 21వ తేది వరకు భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.బేతంచెర్ల నుండి ముచ్చట్లకు చేరేందుకు 18 నుండి 21వ తేది వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు వారు తెలిపారు.భక్తాదులు విరివిగా పాల్గొనాలని వారు కోరారు.

# యాగంటిలో వైసీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి పూజలు

**బనగానపల్లె,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు,వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాటసాని తిరుపాల్‌రెడ్డి క్షేత్రానికి చేరుకోగానే ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డిలు ప్రత్యేకంగా ఆహ్వానించి గర్భగుడిలోకి తీసుకువెళ్లి పూజలు నిర్వహింపజేశారు.అనంతరం ఆయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం దుశ్శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె వైసీపీ నాయకులు బండి బ్రహ్మానంరెడ్డి,పైపుల రామచంద్రారెడ్డి,బుర్రా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నడివీదుల్లో కుక్కల వీరంగం

: ఇద్దరి బాలురికి తీవ్రగాయాలు

**గోనెగండ్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వీదుల్లో గతకొన్ని రోజులుగా వీది కుక్కలు వీరంగం చేస్తున్నాయి.కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతు వీదిల్లో తిరిగే జనంపై దాడులు చేస్తూ తీవ్రగాయాలపాలు చేస్తున్నాయి.గత రెండు నెలలో 70 మంది పై కుక్కలు దాడి చేసిన సంఘటన జరిగింది.బుధవారం ఎర్రబాడు గ్రామంలో మల్లికార్జునరెడ్డి కుమారులు భరత్,గౌతమ్‌లు ఇద్దరు ఇంటి దగ్గర ఆటలు అడుకొనుచుండగా వీది కుక్కలు ఒక్కసారి ఇద్దరి పిల్లలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.పిల్లలు అరవడంతో అక్కడ ఉన్న గ్రామస్థులు కుక్కలను తరిమివేశారు.తీవ్రగాయాలపాలైన ఇద్దరి పిల్లలను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జనసంచారం అధికంగా ఉన్న సెంటర్ల దగ్గర మటన్,చికెన్ దుఖాణాల దగ్గర కుక్కల హంగామా అంతా ఇంతా కాదు,అంటువైపు వెళ్లాలంటే పిల్లలు,వృద్దులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో కుక్కలు వీరంగం చేస్తున్నాయి.ఆయా పంచాయతీ సిబ్బ ంది తగు తర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కుక్క కాటుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ ఇన్‌జెక్షన్‌లు ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

**ముందు జాగ్రత్తలు :** కుక్కకాటుకు గురైన వెంటనే గాయమైన చోట సబ్బు,వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవాలని వైద్యులు తెలుపుతున్నారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలి,అంటీ ర్యాబీస్ ఇంజెక్షన్,టీటీ ఇంజెక్షన్ వేయించుకొని పైన్ కిల్లర్ మాత్ర వేసుకోవాలన్నారు.జిల,నంజు,కలిగించే పదార్థాలను తినకూడదు.వైద్యులు సలహా మేరకు వైద్యం చేయించుకోవాలని కోరారు.

# ఈకేవైసీ చేయించుకోవాలి

**గోనెగండ్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** బావులు,బోర్లు కింద రబీ సీజన్‌లో పంటలు సాగు చేసుకున్న రైతులు సంబంధింత ఆర్‌బీకే లలో ఈకేవైసీని చేయించుకోవాలని మండల వ్యావసాయ శాఖ అధికారి రాజకిశోర్ కోరారు.ఆయన బుధవారం హెచ్ కైరవాడి గ్రామంలోని ఆర్‌బీకే సెంటర్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసుకున్న రైతులు తప్పని సరిగా ఈకేవైసీని చేయించుకోవాలని,దీంతో రైతులుసాగు చేసుకున్న పంటలకు పంట బీమా,పంట అమ్మకం,పంటలపై ప్రభుత్వం గుర్తింపు వస్తుదన్నారు.అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ఆర్‌బీకేలో పంటపై ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన కోరారు.

# ఏసీబీ అధికారులచే విచారణ చేపట్టాలి

**మిడుతూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ;** మిడుతూరు మండలంలోని వివిధ గ్రామాల్లో గొనె సంచుల వ్యవహారంలో రైతులు తీవ్రంగా నష్టపోవడానికి కారణమైన అధికారులపై ఏసీబీ విచారణ చేపట్టాలని సీపీఐ జిల్లా నాయకులు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలు పూర్తి అయిన జిల్లా అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చదువు రాదనే నెపంతో రైతులను మోసం చేసిన అధికారులను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఇక్కడే కాదు చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందని, రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని రమేష్ హెచ్చరించారు.

# నిందితుడి అరెస్ట్

**బనగానపల్లె,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** బనగానపల్లె మార్కెట్‌యార్డు సమీపంలో కారులో ఉంచిన 5తులాల నెక్లెస్ చోరీ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐ పి.రామిరెడ్డిలు బుధవారం తెలిపారు.బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ కోవెలకుంట్లకు చెందిన శివరామకృష్ణయ్య అతని భార్య బనగానపల్లె పట్టణంలోని వివాహానికి ఈనెల 12వ తేదిన కారులో వచ్చినట్లు తెలిపారు.వారు వివాహానంతరం యార్డుకు వెలుతూ కారు డ్యాష్‌బోర్డులో నెక్లెస్‌ను ఉంచి వెళ్లినట్లు తెలిపారు.వారు తిరిగి వచ్చి చూడగా డ్యాష్‌బోర్డు నందు నెక్లెస్ కనిపించకపోవడంతో బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తాము కారు డ్రైవర్ అత్తార్ ఉమర్ అనే వ్యక్తిని విచారించగా తాను బంగారు నగను దొంగతనం చేసినట్లు అంగీకరించారని తెలిపారు.అతన్ని అదుపులోకి తీసుకుని బంగారు నగను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.రెండు రోజుల వ్యవధిలోనే దొంగతనం కేసును బనగానపల్లె పోలీసులు చేధించగలిగారు.డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐ రామిరెడ్డి మరియు సిబ్బంది సుబ్బరామకృష్ణ,ప్రదీప్‌లను అభినందించారు.

# మృతుడి కుటుంబానికి ఇందిరమ్మ,రాజారెడ్డి పరామర్శ

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేటకు చెందిన జక్కు చిన్న నాగయ్య(55)అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ,పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు వారి నివాసం వద్దకు వెళ్లి మృతుడి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అవకతవకలను బయటపెట్టండి

– భూబకాసురులను సాగనంపండి.. రెగ్యులర్ తహశీల్దారును నియమించండి
– రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పాణ్యం మండలంలోని పిన్నాపురం గ్రామంలో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టు కింద సేకరించిన భూముల యజమానుల పేర్ల నమోదులో జరిగిన అవకతవకలను బయటపెట్టాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ అధ్యక్షతన పాణ్యంలోని మార్కెట్‌యార్డులో సోలార్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ప్రజాసంఘాలు, పార్టీ ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకులు ప్రభాకర్‌రెడ్డి, టి.కుమార్, వెంకటప్ప, రామచంద్రుడు, భాస్కర్, తెదేపా నాయకులు లాయర్‌బాబు, మాలమహానాడు నాయకులు దత్తు, దానం, విద్యార్థి సంఘాల నాయకులు ప్రతాప్‌తో పాటు ఇతర నాయకులు మాట్లాడారు. పాణ్యం మండలంలో రెగ్యులర్ తహశీల్దారు లేకపోవడం వల్ల భూ రికార్డుల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని అనేక సంవత్సరాల నుండి సాగులో ఉన్న రైతులు అన్యాయం జరుగుతుందన్నారు. పిన్నాపురం గ్రామంలో భూరికార్డుల్లో అనేక మంది రైతుల పేర్లు నమోదు కాకపోవడం వల్ల అన్యాయం జరుగుతుందని అధికారులు, అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్న వారు చెప్పినట్లు వారి అనుచరుల పేర్లను రెవిన్యూ రికార్డుల్లో ఎక్కిస్తున్నారని ఆరోపించారు. దీనికి ప్రధాన కేంద్రబిందువుగా తహశీల్దారు కార్యాలయం మారిందని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కలుగజేసుకుని భూబకాసురులను సాగనంపి పాణ్యం మండల కేంద్రంలో రెగ్యులర్ తహశీల్దారును నియమించి సోలార్ నిర్వాసితులకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిర్వాసితులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

# భక్తులకు భద్రత కల్పిస్తాం

– పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు
– బ్రహ్మగుండం క్షేత్రాన్ని పరిశీలించిన డిఎస్పీ
– ఆలయ కమిటీ,పోలీసులకు తగు సూచనలు,సలహాలు చేసిన డిఎస్పీ



**వెల్దుర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** శివరాత్రి ఉత్సవాలకు బ్రహ్మగుండానికి వచ్చే భక్తులకు భద్రత కల్పిస్తామని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు అన్నారు.వెల్దుర్తి పట ్టణాకి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 18 నుంచి 21వరకు నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం డిఎస్పీ బ్రహ్మగుండానికి చేరుకున్నారు.అక్కడ కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ మర్యాదలతో డిఎస్పీకి ఆలయ కమిటీవారు పూజాకార్యక్రమాలు చేయించి తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం డిఎస్పీ భక్తులకు కల్పించే సౌకరాలు,ట్రాఫిక్ సమస ్యలు లేకుండా పార్కింగ్ తదితర అంశాలపై ఆలయ కమిటీ చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,ఇఓ హనుమంతరావు,వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.ఆలయానికి వచ్చే భక్తులకై ఏర్పాటుచేసిన క్యూలైన్,కోనేటి వద్ద స్నానపుగదులు,ఆలయంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు,పోలీస్ ఔట్‌పోస్టును డిఎస్పీ వారితో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,హెడ్‌కానిస్టేబుల్ నరసింహయాదవ్,ఎస్‌బి హెచ్‌సి ఖాజా,పిసి రవీంద్రనాయక్,కమిటీ సభ్యులు బొమ్మన రఘువర్దన్‌రెడ్డి,అనిల్‌రెడ్డి,యల్లయ్య,మధు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆదోని డిపో గ్యారేజీలో అవగాహన సదస్సు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ;** ఆదోనిలో ఆధునీకరించిన బస్టాండు (పబ్లిక్ ప్రయివేట్ పార్టిసిపేషన్) పద్ధతిలో నిర్మించుటకు అవగాహన సదస్సును గురువారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. కావునా కాంట్రాక్టర్‌లు, వ్యాపారవేత్తలు, ఆసక్తి గల వారు సదస్సులో పాల్గొని తగిన సలహాలు, సూచనలు ఇస్తామన్నారు.

# వ్యర్థ పదార్థాల లారీ ట్యాంకర్ సీజ్

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఓ ఆయిల్ ఫ్యాక్టరీ నుంచి వ్యర్థ పదార్థాలతో కూడిన ట్యాంకర్‌ను రెవెన్యూశాఖ, పోలీసుశాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు ఆదోని వన్‌టౌన్ ఎస్ఐ ప్రహ్లాద్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ఐకే ఆయిల్ ఫ్యాక్టరీలో వ్యర్థ పదార్థాలతో కూడిన ట్యాంకర్‌ను ప్రతిరోజూ రాయ్‌నగర్ కాలనీ సమీపంలో చెరువులో అన్‌లోడ్ చేస్తున్నారని చెప్పారు. కాలనీవాసులు కాపు కాసి ఆ లారీ వారిని పట్టుకుని, తమకు సమాచారం అందించారని, వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లగా, లారీ ట్యాంకర్ తప్పించుకుని పోయి ఫ్యాక్టరీలో లారీని పెట్టి ఫ్యాక్టరీకి తాళం వేశారన్నారు. లారీ వెనక వెళ్లి ఆ ఫ్యాక్టరీ నుంచి తాళం ఓపెన్ చేసి లారీని చేధించి ఆ ఫ్యాక్టరీ వద్దకు వెళ్లి లారీని సీజ్ చేసినట్లు తెలిపారు. వెంటనే రెవెన్యూశాఖ అధికారులను పిలిపించి లారీ ట్యాంకును అప్పగించినట్లు తెలిపారు. ప్రతిరోజూ వ్యర్థ పదార్థాలతో కూడిన లారీ ట్యాంకులో నుంచి మురుగు కాలువలోకి వదులుతున్నారని, రాయ్‌నగర్ కాలనీవాసులు కాపు కాసి పట్టుకోవడం జరిగిందన్నారు.

# నాటుసారా తయారీ స్థావరంపై దాడులు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని బాలనాగన్న చెరువు వద్ద బుధవారం ఆదోని సెబ్ పోలీసులు జరిపిన దాడుల్లో ఆదోని పట్టణానికి చెందిన బోయ శివను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. మరొక వ్యక్తి బోయ చిరంజీవి తప్పించుకున్నాడన్నారు. స్థావరం వద్ద 400 లీటర్ల ఊట, 5 లీటర్లు నాటుసారాను గుర్తించి సదరు వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి, ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన డీయస్పీ



**గడివేముల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని దక్షిణ కాశీగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లను బుధవారం నంద్యాల డీయస్పీ మహేశ్వరరెడ్డి, పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్యలు పరిశీలించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీ దుర్గా సమేత భోగేశ్వర స్వామికి డీయస్పీ, సీఐ, ఎస్ఐలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది శాలువాతో డీయస్పీ మహేశ్వరరెడ్డిని సన్మానించారు.ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ నూతన చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందరశర్మ, గిరిధర్‌శర్మ, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఆర్టీసీ డ్రైవర్ మృతి



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** విద్యుదాఘాతానికి గురై ఆర్టీసీ డ్రైవర్ మ ృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన నాగేశ్వరరావు నందికొట్కూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం నాగేశ్వరావు జూపాడుబంగ్లాలోని తన ఇంటిన వున్న వాటర్‌ట్యాంక్ ఫుల్ అయిందా లేదా అని చూసేందుకు మిద్దేపైకి ఎక్కారు.ఈ క్రమంలో ఇంటి పై వెళ్లిన 11కెవి విద్యుత్ తీగలను ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్ షాక్‌గురై అక్కడిక్కడే మ ృతి చెందాడు. కుటుంబ యాజమాని మ ృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది

# భక్తుల ఆరాధ్య దేవుడు పంచలింగేశ్వరుడు

### :- ఉత్సవాలకు ముస్తాబైన శ్రీగిరి క్షేత్రం :- 18 నుండి ఉత్సవాలు ప్రారంభం




**ఆస్పరి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ సమీప కొండల్లోని శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వరుడు భక్తులు ఆరాధ్య దేవుడిగా వెలుగొందుతున్నాడు. అయితే ఈ పంచలింగేశ్వరుడు మహిమలతో పాటు ఐశ్వర్యం,ఆరోగ్యం,జ్ఞానం,మోక్షం,సంతానం కలిగించేవారని పూర్వపెద్దలు చెబుతున్నారు. శ్రీగిరి క్షేత్రంలో మూడున్నర అడుగుల ఎత్తులో నవగ్రహాలను ఎక్కడా లేని విధంగా సతీసమేతంగా వాహనాలపై ప్రత్యేక మంటపాల్లో నిర్మించబడింది. 18 నుండి 22వ తేదీ వరకు శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసనాయన, గ్రామపెద్దలు తెలిపారు. ఈ ఉత్సవ వివరాలు ఇలావున్నాయి. 18న ఉదయం 6గంటలకు సహస్రగరిక పుష్ప సాహిత్య గణపతి హోమం,9గంటలకు గంగపూజ,కంకణాధరణ,మద్యాహ్నం 2గంటల నుండి శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను బిణిగేరి గ్రామంలోని రామిరెడ్డి చంద్రారెడ్డి ఇంటి నుండి పల్లకిలో భాజాభజంత్రీల మద్య నందికోలు,భూచక్రపు గొడుగుల,గడస్తంభం గ్రామోత్సవంగా జరుపుకొని శ్రీగిరి క్షేత్రం చేరుకుంటుంది. రాత్రి 9గంటలకు సుజాత ఆద్వర్యంలో ఈశ్వర జానపద పోరాటం నిర్వహిస్తారు. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయమున శ్రీగిరి జ్యోతి దర్శనం జరుగును. అనంతరం అభిషేకాలు నిర్వహిస్తారు. 19న ఆదివారం రాత్రి 1గంటకు అభిషేకం,తెల్లవారుజామున 6గంటలకు లక్ష్మీనారాయణ హోమం,8గంటలకు గొరవయ్యల పాలపూజ,ఉదయం 11.15కు మేషలగ్నం నందు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు. 12.30కు చిగిలి గ్రామానికి చెందిన నాగలింగయ్య స్వామి వారిచే వీరభద్రస్వామి వేషాధారణ,2గంటలకు భక్తుల గండాదీపం,3గంటలకు అంబలి ప్రసాదం,సాయంత్రం 4గంటలకు స్వామి వారి పల్లకోత్సవం గంధంతో వైభవంగా నిర్వహిస్తారు. రాత్రి 8గంటలకు స్వామి వార్ల ఉయ్యాల సేవ,9గంటలకు శ్రీ పంచలింగేశ్వర స్వామి నాట్యమండలిచే పంచమాంకముల నాటక ప్రదర్శన ఉండును. 20న సోమవారం ఉదయం 5గంటలకు శ్రీ పంచలింగేశ్వర స్వామి అభిషేకం,మహాగణపతి,లలితాహోమం, తీర్థప్రసాదాలు అందచేస్తారు. రాత్రి 9గంటలకు కొమ్మూరి వెంకటలక్ష్మి ట్రూపువారిచే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కలికాల మహిమ పూర్తి నాటకం జరుగుతుంది. 21న మంగళవారం ఉదయం 5గంటలకు అభిషేకం,అదిత్యాది నవగ్రహ హోమం, రాత్రి 8గంటలకు భజన పోటీలు జరుగును. 22న బుధవారం ఉదయం గంటలకు అభిషేకములు,రుద్రహోమం, మహాపూర్ణాహుతి,గోపూజ,సాయంత్రం 4గంటలకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కూర్చోబెట్టుకుని శ్రీగిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహిస్తారు. ఐదురోజుల పాటు జరిగే ఉత్సవాలకు గ్రామచుట్టుపక్కల ప్రజలే కాకుండ తెలంగాణ,కర్ణాటకల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఐదురోజులు పాటు బిణిగేరి గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ ఉత్సవాలకు శ్రీగిరి క్షేత్రాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## చదరంగం క్రీడలు విద్యార్థుల మేధస్సును పెంచుతాయి

## - జిల్లాస్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** చదరంగం క్రీడా పోటీలు అడటంలో విద్యార్థులు మానసిక ఉల్లాసంతో పాటు మేదస్సును కూడ పెంచుకోగలుతారని ఇలాంటి పోటీలలో పాల్గొనేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రొత్సాహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామకృష్ణా విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి, ఐఎంఎ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ, కళాశాలల మేనేజర్ ప్రగతిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం జిల్లాస్థాయి 19 సంవత్సరాల బాలబాలికల చదరంగం పోటీలు వివేకానంద అడిటోరియంలో ప్రారంభమయ్యాయి. చదరంగం పోటీలు తరుచు నంద్యాలలో జరగడం ద్వారా క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో విజయాలు సాధించడానికి దోహదపడతాయని అందుకు కృషి చేసిన రామసుబ్బారెడ్డి తదితరులను అభినందించారు. ఈపోటీలలో విజేతలుగా నిలిచినవారికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆంధ్రచెస్ అసోసియేషన్ చెస్ క్రీడాకారిణి విశాఖపట్నంకు చెందిన మీనాక్షికి రాష్ట్రపతి జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కోటి రూపాయలు తన క్రీడానైపున్యాన్ని పెంచుకోవడానికి శిక్షణ కోసం అందజేశారన్నారు. చదరంగంలో ఉన్నత స్థాయి విజయాలు సాధించిన వారికి ప్రభుత్వం ప్రత్యేక ప్రొత్సాహకాలు అందించడం ప్రశంసనీయం అన్నారు. ఈపోటీలలో వంద మందికిపైగా బాలబాలికలు పాల్గొన్నారు. కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, లయన్స్‌క్లబ్ కోశాధికారి రత్నకుమార్, ఇమామ్,సుజాత, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శెనగలు మార్క్‌ఫెడ్ ద్వారా

## రూ.7 వేలకు కొనుగోలు చేయాలి

**కర్నూలు మున్సిపాలిటి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** శనగలు మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలుకు రూ. 7 వేల ప్రకారం కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాధం డిమాండ్ చేశారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ అధికారి రాజుకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈసంవత్సరం మార్కెఫెడ్ కొనుగోలు ఇంకా ప్రారంభించలేదని, పప్పుశెనగ పంటను జిల్లాలో అస్పరి, దేవరకొండ, చిప్పగిరి, హాలహర్వి, హోళగుంద, ఆలూరు, కోసిగి, మంత్రాలయం, కోడుమూరు, కల్లూరు మండలంలో రైతులు సాగుచేసి పండించారు. కర్నూలు నియోజకవర్గాల్లో పప్పుశనగ అధికంగా సాగుచేస్తున్నారు. ఒక ఎకరానికి రూ.40 వేల వరకు సాగుకు ఖర్చుచేస్తున్నారని ఈసంవత్సరం అధిక వర్షాల వల్ల పంట దిగుబడి సరిగా రాకపోవడం, ధర పతనమవడం, ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు పెరగడం రైతు నడ్డివిరిచిందన్నారు. రైతులను అదుకొని ప్రభుత్వం ఎందుకు ఉన్నట్లు అని విమర్శించారు. క్వింటాల్‌కు 5,335 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తారని రైతులు ఎంతో అశించారు. కానీ అధికారులు సరైన సమయంలో తగు చర్యలు తీసుకోలేదు. వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా పంటను కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షాన ఉన్నామని మాయమాటలు చెబుతున్నారు రైతులు పండించిన ప్రతి గింజను రైతుభరోసా కేంద్రంలో కొంటామని చెప్పారు. కానీ పంటను ఆర్బీకే కేంద్రంలో కొనడం లేదు. ఈప్రభుత్వ హయాంలో దళారులు బాగుపడ్డారు కానీ రైతులు ఏమాత్రం బాగుపడలేదని తెలిపారు. రైతు రాజ్యం, రామరాజ్యం అని చిలకపలుకులు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రైతులను విస్మరించారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్దిచెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు సి మహేష్, దంబోవడం శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, రైతులు నాయకులు, ఇర్మియ, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే

### :- పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ క్రాంతినాయుడు

**తుగ్గలి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** కేంద్రంలో భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ క్రాంతినాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొందిమడుగుల,ముక్కెళ్ళ,మారెళ్ల గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ (చేయిచేయి కలుపుదాం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,మోసాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా వివరించారు. అలాగే గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందించే పథకాలు,నియోజకవర్గంలో చేసిన కార్యక్రమాలు,అభివృద్ధిని వివరించడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, గ్రామాల్లో రోడ్డు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దామని రాహుల్‌గాంధీని దేశ ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాషా,అర్జున్,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ పడని రైతులకు న్యాయం చేయండి

**తుగ్గలి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 2021-22లో ఇన్సూరెన్స్ పడని రైతులకు వెంటనే ఇన్సూరెన్స్ వర్తింపచేసి న్యాయం చేయాలని రైతుసంఘం మండల కమిటీ అధ్యక్షులు శ్రీరాములు అన్నారు. బుధవారం రైతుసంఘం ఆద్వర్యంలో తుగ్గలిలోని వ్యవసాయ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చాలామంది రైతులకు ఇన్సూరెన్స్ పడలేదన్నారు. ఇన్సూరెన్స్ పడలేదని గతంలో కూడా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఇంతవరకు రైతులకు ఇన్సూరెన్స్ వర్తింప చేయలేదన్నారు. ఇన్సూరెన్స్ పడని రైతులకు ఇన్సూరెన్స్ వర్తింప చేస్తామని వ్యవసాయ అధికారులు చెబుతున్నా ఇంతవరకు రైతు ఖాతాలోకి ఇన్సూరెన్స్ జమకాలేదన్నారు. ఇన్సూరెన్స్ పడకుంటే దశలవారిగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## 'ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారం ..'

**కొలిమిగుండ్ల, జనవరి 15, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్ని విధాలా పన్నులు, ధరలు పెంచడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడిందని కొలిమిగుండ్ల టిడిపి నాయకులు పెర్కొన్నారు. బుధవారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలకేంద్రంలో టిడిపి నాయకులు అందెరాము, బొట్టుస్వామి, మంగలి గోపాల్, విజయ్, పాలడైరీ అంజి తదితరులు 'రాష్ట్రానికి ఇదేం కర్మ ..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వం పెంచిన పన్నులు, ధరలపై ప్రజల బాధలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో బీసీ జనార్ధనరెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూటం ఎర్రకంబయ్య, వెంకటేష్, బోయ శ్రీనివాసులు పెద్ద ఎత్తున టిడిపి యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరసం రాష్ట్ర కమిటీలో

# కలం ప్రహ్లాదకు చోటు



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ;** ఈనెల 10, 11వ తేదీల్లో తెనాలిలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో అరసం రాష్ట్ర కార్యదర్శిగా కలం ప్రహ్లాద్ ఎంపికకావడం పట్ల ఎస్టీయూ పట్టణశాఖ నాయకులు నాగరాజు, రమేష్‌నాయుడు, లోక్యానాయక్, రవి, వీరచంద్రయాదవ్, జంబులయ్య హర్షం వ్యక్తం చేశారు. ప్రహ్లాద తను చదువుకునేటప్పటి నుంచే విద్యార్థి సంఘం నాయకునిగా అనేక విద్యారంగ సమస్యలపై పోరాడాడన్నారు. నేడు అరసం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడంపట్ల ఎస్టీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రహ్లాద మరిన్ని బాధ్యతలు చేపట్టి భాషా, సాహిత్యాల అభివృద్ధికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి గారు జగనన్న

## "ఉద్యోగ దీవెన" పథకం అమలు చేయండి

### -గాడినపడిన ఆదాయం - జీతాలు ఇవ్వలేని పరిస్థితి

**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులపై ఉక్కుపాదం మోపి వారిని మానసిక వేదనకు గురిచేస్తు కనీసం ఒకటవతేదిన జీతాలు కూడ ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమని ముఖ్యమంత్రి గారు ఉద్యోగులకు ఉద్యోగ దీవెన పథకం కింద ప్రతినెల 1వ తేదిన జీతం పథకాన్ని అమలుచేసి వారిని ఆర్థికంగా అదుకోవాలని ఎస్టీయు రాష్ట్రశాఖ అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఎస్టీయు భవన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమేసుల చంద్రశేఖర్, సహాధ్యక్షుడు గోపాలకృష్ణ అధ్వర్యంలో జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాం బేగ్, మౌలాలిల అధ్యక్షతన ఉద్యోగులు, కెజిబివిలు ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాసన మండలిలో గళం విప్పాలంటే సమస్యలు తెలిసిన అనుభవం ఉన్న కత్తినరసింహారెడ్డి ఎన్నిక చేసుకోవాలని తెలిపారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో ఎదుర్కొని పోరాటం చేసే ధీరోత్తమమైన వ్యక్తి అని గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంఘంలో జిల్లాశాఖ, రాష్ట్రశాఖ పదవులను అనుభవించి అనుభవం ఉన్న వ్యక్తి అని ఆయనను శాసన మండలి సభ్యునిగా ఎన్నుకోవాలని కోరారు. ప్రలోభాలకు, తాయిళాలకు, చిల్లర గిప్ట్‌లతో గురువులకే గాలం వేసే విధంగా కొంతమంది వ్యవహారిస్తున్నారని ఉపాధ్యాయులకు తాయిళాలు ఇవ్వడం అంటే గురువులను అవమానించడమేనని పేర్కొన్నారు. నోటుకు ఓటు అమ్ముకునే దౌర్భాగ్యం ఉపాధ్యాయులకు పడలేదని మన హక్కుల కోసం పోరాడి ప్రశ్నించే నాయకులైన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కామ్రేడ్ కత్తి నరసింహారెడ్డి, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోతుల నాగరాజును గెలిపించుకొని ప్రభుత్వ విద్య, పాఠశాలల, ఉపాధ్యాయ హక్కులను పరిరక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పాఠశాలలను నిర్వీర్యంచేసే దిశగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రపంచ బ్యాంకు అదేశాల మేరకు డిఎస్సీని నిర్వహించకుండా 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి ప్రాథమిక, మాధ్యమిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగేంద్రకుమార్, లక్ష్మణ్, దేవేందర్, ప్రసాద్, మద్దిలేటి, సుబ్బరాయుడు, తిరుపతయ్య, ఎల్ సుబ్బయ్య,శ్రీనివాసరెడ్డి, పురుశోత్తమ్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటసుబ్బయ్య, లగిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫోన్ కొట్టు - గిఫ్ట్‌కింద రూ.5 వేల నుంచి రూ.10 వేలు

### అవినీతి నిరోధక టోల్ ఫ్రీ నం.14400కు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతిని అరికట్టెందుకు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఓ టోల్ ఫ్రీ నంబరు 14400 నంబర్‌ను ఏర్పాటు చేసింది. ఈఫోన్ ద్వారా ఏ అధికారి అయినా అవినీతికి పాల్పడుతున్నట్లు అధారాలతో విడియో ద్వారా గానీ, అడియో ద్వారా గానీ ఎసిబికి పంపిస్తే వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేలు గిఫ్ట్‌గా ఇవ్వనున్నట్లు అదేశాలు జారీచేశారు. కలెక్టరేట్ కార్యాలయంతో పాటు రెవిన్యూ కారాల్యయం, విద్యుత్, సబ్‌రిజిస్ట్రార్, పోలీస్‌స్టేషన్, ఎంపిడిఓ, సచివాలయం, ప్రభుత్వాసుపత్రి, ఇరిగేషన్, ఐసిడిఎస్, సెల్స్‌ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అర్‌అండ్‌బి, హౌసింగ్, మున్సిపల్‌శాఖ, లేబర్, సచివాలయ సిబ్బంది, రవాణాశాఖ, 108, 104 సర్వీసులు, ఫారెస్టు కార్యాలయం, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయశాఖ, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ తదితర శాఖలలో ప్రజలకు ఏమాత్రం అసౌకర్యం కలిగిస్తే... పైసలు.. డిమాండ్ చేస్తే వెంటనే ఫోన్‌లో సంప్రదించాలన్నారు. ఫోన్‌లో 14400 యాప్‌ను డౌన్‌లోడ్ చేసి బటన్ ప్రెస్ చేస్తే విడియో, అడియో సంబాషణ రికార్డు అవుతుంది. పాస్‌బుక్కు, కుటుంబ సభ్యులతో కూడిన సర్టిఫికెట్, మరణ దృవీకరణ పత్రం సర్వీసులకు సంబంధించిన నంబర్‌తో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏవరైనా ప్రజలు చేయాల్సింది ఒక్కటే ఆది ఆర్టీనం. లేక సంబంధించిన కార్యాలయంలోని పనిచేయని సిబ్బంది వివరాలతో ఫోన్ చేయండి, గిఫ్ట్ పట్టండి అనే నినాదంతో ఈనూతన సదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అవినీతి నిరోధకశాఖపై ప్రజలకు నమ్మకం కలిగేవిధంగా అధికారులు వ్యవహారించాలని సూచించారు.

## పంచాయతీ కార్యదర్శులకు మెమోలు

**తుగ్గలి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** ఓడిఎఫ్,మిషన్ ఆంథోదయ,జిపిడిపి ఎండు టు ఎండ్ పనుల్లో నిర్లక్ష్యం వహించిన పెండేకల్,రాంకొండ,ఉప్పరపల్లి,శభాష్‌పురం,రాంపురం,రాంపల్లి పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేయడం జరిగిందని ఈఓపిఆర్‌డి వీరరాజు బుధవారం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో మెమోలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో గ్రామ పంచాయతీలలో కీలక భాధ్యత వహించాల్సిన కార్యదర్శుల పనితీరు పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు తమ పనితీరును మెరుగుపరుచుకొని మూడురోజుల్లోగా క్షేత్రస్థాయిలో లోపాలను సరిదిద్దుకొని సంజాయిషీ మెమోలకు సమాధానమివ్వాలని మెమోలో పేర్కొనడం జరిగిందని,లేనిపక్షాన శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పరారీలో ఉన్న నింధితులు అరెస్టు

**పత్తికొండ,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** పరారీలో ఉన్న నింధితులను అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ జమీర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న ఉదయం 10.30గంటలకు పట్టణంలోని ఔట్‌స్కర్ట్స్ చందోలి,చక్రాల వై జంక్షన్ వద్ద యుపిఎస్ క్రైం.నం. 21/2023యు/సెక్షన్ 34(ఎ)ఏపి ఎక్సైజ్ అమెండ్‌మెంట్ యాక్ట్ కేసులో పరారీలో ఉన్న ఎ-5,ఎ-6 ముద్దాయిలు పెండేకల్ గ్రామానికి చెందిన శివ, ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన సరిఫ్‌ని బుధవారం పట్టుకున్నట్లు తెలిపారు. సిఐ సమాచారం మేరకు నింధితులను పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని ఏఎస్ఐ తెలిపారు.

## అందరు భక్తిభావంతో మెలగాలి

**మద్దికెర,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు భక్తిభావంతో మెలగాలని గుంతకల్ సబ్ రిజిస్టర్ సమీర్ భాష అన్నారు. బుధవారం మండల పరిధిలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడున్న శిలా విగ్రహాలు మరెక్కడా లేవని చాలా అద్భుతంగా రూపకల్పన చేశారన్నారు. అనంతరం వందల సంఖ్యలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చూసి శాశ్వత నిత్యాన్నదానం కొరకు విరాళంగా రూ.50,116లు ఇవ్వడం జరిగింది. అందరికి అన్నీ ఉన్నా కొందరిలోనే సేవా దృక్పథం ఉంటుందని జిల్లాలోని అతి తక్కువ కాలంలోనే అత్యంత ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించిన తలారి పరుశురాంను, టిపిఆర్ ట్రస్టు సభ్యులను ఆయన అభినందించారు.

## ఇరుముడితో పాదయాత్రగా

## శ్రీశైలం వెలుతున్న శివస్వాములు

**కొత్తపల్లి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముసలిమడుగు, ఎదురుపాడు, ఎర్రమఠం గ్రామాలలో మహాశిరాత్రి పండుగను పురస్కారించుకొని గత 40 రోజులుగా మాల ధరించి అత్యంత భక్తిశ్రద్దలతో పూజలు, ఒంటి పూట భోజనంతో దీక్షలు చేసిన శివస్వాములు బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా ఆలయ అర్చకులు శివస్వాములకు ఇరుముడి కట్టారు. ఇరుముడిని తలపై పెట్టుకొని ఓం నమశ్శివాయ అంటు కాలినడకన శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరారు.

## వైసీపీకి ప్రజలే బుద్ధిచెబుతారు

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్దిచెబుతారని టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు మల్లేశ్వర్‌రెడ్డి, నర్లా రాఘవరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, గురుస్వామి, సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డిలు అన్నారు. బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పార్నపల్లె గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు వైసీపీకి బుద్దిచెప్పాలన్నారు. అభివృద్ధి పథంలో నడవాల్సిన రాష్ట్రం సైకో ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ఈకార్యక్రమంలో జాకీర్ ఖాన్, మాజీ సర్పంచ్ వెంకటరామయ్య, నాగేశ్వర్‌రెడ్డి,గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**మద్దికెర,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎం అగ్రహారం రైల్వే గేట్ సమీపాన గుంతకల్‌కు చెందిన నూర్ మహమ్మద్(30) రైల్వే లైన్‌పై అనుమానస్పదంగా మృతిచెందాడు. 10.30గంటల సమయంలో గూడ్స్ బయలుదేరి వెళ్లింది దానికింద పడి మృతిచెంది ఉంటాడని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిటారుగా చెప్పులు మొండెం వేరు కాకుండ చేతులు ముడుచుకుని ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. గుంతకల్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శివలింగాలతో ఓం శాంతి యాత్ర

**నందికొట్కూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** ఓం శాంతి మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా పట్టణంలో బుధవారం స్తానిక ఓం శాంతి కార్యాలయం వద్ద బాబా జెండాను ఎగుర వేసి బాబా సందేశాన్ని వక్తలు వివరించారు. అనంతరం అత్యంత భక్తి శ్రద్దలతో కలశాలు, శివలింగాలతో పట్టణ పురవీధుల గుండా శాంతి యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నుండి సావిత్రి అక్కయ్య, అధిక సంఖ్యలో పరివారు, రమాదేవి, రిటైర్డ్ జడ్జీ మోహన్‌రావు, నరసింహ్మారెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌ను తొలగించండి సారూ..!

**తుగ్గలి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** మండలి పరిధిలోని రామకొండ గ్రామ పంచాయతీలోని జగనన్న కాలనీలో లబ్దిదారులకు ఇచ్చిన ప్లాట్లపై వెళ్లిన విద్యుత్ లైను తొలగించండి సార్ అని రాంకొండ గ్రామానికి చెందిన గోరంట్ల జయసుధ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ రాంకొండ పంచాయతీలోని పెండేకల్ ఆర్ఎస్‌లో జగనన్న కాలనీలో తనకు 12వ ప్లాట్‌ను అధికారులు ఇవ్వడం జరిగిందని కేటాయించడం జరిగిందని తెలిపారు. అయితే ఆ ప్లాట్‌లో తాను ఇంటి నిర్మానం చేపట్టడం జరిగిందని,ఇంటి నిర్మాణం టాప్ లెవెల్ వెళ్లడంతో ఆర్‌సి వేసుకునేందుకు విద్యుత్ లైన్లు అడ్డంగా ఉందన్నారు. గతంలో అధికారులు జగనన్న కాలనీలో లబ్దిదారులకు కేటాయించిన ప్లాట్లపై అడ్డంగా ఉన్న విద్యుత్ లైన్లు తొలగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటివరకు విద్యుత్ లైన్‌ను తొలగించలేదన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. తనకు ఎవరూ లేరని భర్త కూడా చనిపోయాడని,ఇంటి పైకప్పు ఆర్సి వేసుకునేందుకు రూ.40వేలు విలువ చేసే ఐరన్ కడ్డీని తన ఇంటి నిర్మాణం వద్ద పెట్టుకోవడం జరిగింది అయితే ఆ ఐరన్ కడ్డీ,కంకర రాళ్లను దొంగలు దోచుకెళ్లడం జరిగిందని భావోద్వేగానికి లోనయ్యారు. ఇప్పటికైనా అధికారులు గమనించి జగనన్న కాలనీలో లబ్దిదారులకు కేటాయించిన ప్లాట్లపై వెళ్లిన విద్యుత్‌లైన్‌ను తొలగించాలని ఆమె కోరారు.

## ప్రత్యేక హోదా కోసం వికలాంగుని త్యాగం

**మద్దికెర,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,విశాఖకు రైల్వే జోన్ కొరకు శ్రీకాకుళం జిల్లా బూర్గం గ్రామం కంచలి మండలానికి చెందిన ప్రసాద్ గత 11నెలల నుండి మూడు చక్రాల సైకిల్‌తో ప్రయాణం కొనసాగించి బుధవారం మండల కేంద్రమైన మద్దికెరకు చేరుకుని తనను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్లు, నాయకులు యొక్క పత్రాలతో ఇచ్చాపురం నుండి అనంతపురం వరకు ప్రయాణం కొనసాగించానన్నారు. ఎన్నో అడ్డంకులు,అనారోగ్య కారణాలు ఏర్పడినప్పటికీ రాష్ట్రానికి న్యాయం చేకూరాలనే సదుద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈయన తండ్రి పాన్ షాప్‌తో జీవనం గడుపుతుండగా తల్లి,భార్య వ్యవసాయ కూలీ పని చేస్తున్నారని తెలిపారు. ప్రతిఒక్కరితో కలిసిన సంతకాల పత్రాలు తీసుకుని ఢిల్లీలో నరేంద్రమోడీ, వెంకయ్య నాయుడులను కలుస్తానన్నారు.

## పెళ్లి వేడుకలో తెదేపా నాయకులు

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో తెదేపా నాయకుడు నాగరాజు మనువరాలు పెళ్లివేడుకలకు ఆదోని నుండి టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,తెదేపా సీనియర్ నాయకులు,మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు భాస్కర్ రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,బిసి సెల్ రాష్ట్ర నాయకుడు వడ్డేమాన్ గోపాల్,సోమిరెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీసర్పంచ్ కారుమంచప్ప,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,తెదేపా నాయకులు వాల్మీకి రాముడు,నారాయణపురం షేక్షావలి, కోట్ల వీరస్వామి,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన ఆస్పరి

**ఆస్పరి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** ఎంతో నిష్టగా 41రోజులు శివమాల ధరించి ఇరుముడి కట్టుకుని శివనామ స్మరణతో శ్రీశైలం బయలుదేరారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక పక్కీరప్ప దేవాలయ ఆవరణలో దాదాపు 150మందికి అర్చకులు రూపమోహన్‌శర్మ,గురుస్వామి రామాంజనేయులు ఇరుముడి కట్టారు. అలాగే యాటకల్లు గ్రామంలో కూడా శివస్వాములు ఇరుముడి కట్టించుకుని శ్రీశైలం బయలుదేరారు. ఇరుముడి అనంతరం పక్కీరప్ప ఆలయం నుండి సాయిబాబా దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడి నుండి శ్రీశైలం బయలుదేరి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ శివమాల 41రోజులు ధరించి చిన్న,పెద్ద తేడా లేకుండ ఎంతో నిష్టగా ఉండి శివనామస్మరణతో మారుమోగిందన్నారు. శివమాల ధరించే వారు నిష్టగా ఉండి పూజలు జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్న,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ బలపరుస్తున్న

## ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

**ఆలూరు రూరల్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** పిడిఎఫ్,యుటిఎఫ్,ఎస్‌టియు వివిధ ప్రజాసంఘాలు బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు,డివైఎఫ్ఐ ఆద్వర్యంలో బుధవారం మండల పరిధిలోని అరికెర గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి నారాయణస్వామి మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సమస్యలపై, పరిశ్రమల ఏర్పాటు,నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు బృతి కూడా కల్పించాలని,ప్రభుత్వాలపై దశలవారిగా ఆందోళనలు చేశారని,అటువంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి పెద్దల సభకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షాకీర్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా,గోపాల్‌లు పాల్గొన్నారు.

## దేవస్థానం వైద్యశాలకు

## మందులు అందజేత

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానంలో సాగర్‌సాఫ్ట్(ఇండియా)లిమిటెడ్ హైదరబాద్ దేవస్థానం వైద్యశాలకు వివిద రకాలైన మందులను విరాళంగా అందజేసారు.ఈ మేరకు సహాయ కార్యనిర్వహణాదికారి ఫణిధర్‌ప్రసాద్‌కు ఈ మందులను దాతలు అందజేసారు.వీటి విలువ సమారు రూ.4 లక్షల వరకు ఉంటుందని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో డాక్టర్లు గణేష్,ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,విశ్రాంత ల్యాబ్‌టెక్నిషియన్ రాఘవేంద్రుడు,సంబందిత గుమాస్తా శ్రీనివాసులు,దేవస్థానం వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్షలకు

## యూనిఫాంతో హాజరుకాకూడదు

### -ఎథిక్స్ మానవ విలువలు పరీక్షకు 660 మంది విద్యార్థులు గైర్హాజరు



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జిల్లాలో బుధవారం జరిగిన ఎథిక్స్ హ్యూమన్ వ్యాల్యువేషన్ (మానవ విలువలు) పరీక్షకు 660 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆర్ఐఓ ఎస్‌విఎస్ గురువయ్యశెట్టి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో శనివారం ఈపరీక్షకు 306 సెంటర్లలో ఒకేషనల్, రెగ్యులర్ విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. ఇందులో జనరల్ విద్యార్థులు 30,892 మంది ధరఖాస్తు చేసుకోగా 30,360 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 2880 మంది ధరఖాస్తు చేసుకోగా 2752 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈనెల 17వ తేది ఎన్విరాయిన్‌మెంట్ పరీక్ష ఇదే కేంద్రాల్లో నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షలు అయా కళాశాలల్లో నిర్వహించినందున యూనిఫాంతో హాజరయ్యారని ఈనెల 20న ఒకేషనల్ విద్యార్థులకు, 26వ తేదిన రెగ్యులర్ సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామని అందులో ఏ విద్యార్థులు యూనిఫాంతో హాజరుకాకూడదని ఆయన తెలిపారు. నిబంధనలు పాటించని కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆలంకొండలో పెద్దదేవర

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :** మండలంలోని ఆలంకొండ గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లి, సుంకులమ్మ దేవతల తిరుణాల(పెద్దదేవర) మహోత్సవం నిర్వహించారు.అమ్మవార్లకు ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు అమ్మవారికి తమ మొక్కును తీర్చుకున్నారు.కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ దేవరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,నిర్వాహకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో రాష్ట్రప్రజలు సుభిక్షం

## - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

**హొళగుంద,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో సామూహిక వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న నాలుగేళ్ల పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. జగన్ పాలనలో ఎలాంటి అవినీతి,అక్రమాలు జరుగకుండ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. శివస్వాముల ఆద్వర్యంలో సామూహిక వివాహ ఏర్పాటు చేసిన శివస్వాములను అభినందించారు. రాబోయే రోజుల్లో సామూహిక వివాహాలు ఏర్పాటు చేస్తే తనవంతుగా తోడ్పాటునందిస్తానని మంత్రి పేర్కొన్నారు. అశేష జనుల మద్య సామూహిక వివాహాలు చేసుకున్న నూతన వధూవరులను(5జంటలు) మంత్రి జయరాం,సోదరుడు శ్రీనివాసులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ షఫీవుల్లా,మాజీ జడ్‌పిటిసి రామ్‌బీమ్‌నాయుడు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మైనర్ బ్రిడ్జి నిర్మాణంతో రెండు మండలాల ప్రజలకు మేలు : ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :**

మైనర్ బ్రిడ్జి నిర్మాణంతో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల ప్రజలకు మేలు జరుగుతుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.వెల్దుర్తి నుంచి చెరుకులపాడు గ్రామానికి వెళ్లే రహదారి(చెరుకులపాడు క్రాస్)లో రూ.60లక్షల రుపాయల ఆర్‌అండ్‌బి నిధుల మంజూరుతో చేస్తున్న మైనర్ బ్రిడ్జి నిర్మాణం పనులను ఎమె మ్మెల్యే శ్రీదేవి బుధవారం పరిశీలించారు.నిర్మాణం పూర్తయ్యాక త్వరలో ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రాయలసీమలోని లక్షలాది మంది ఆశలను తీరుస్తూ కడప స్టీల్ ప్లాంట్‌ను నేడు తీసుకువచ్చి చెప్పిన మాట నిలబెట్టుకున్న ఘనత ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న)కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి డిఇ ప్రసాద్‌రెడ్డి,ఏఇ శ్రీకాంత్‌రెడ్డి,కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2024లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయం..! : కోట్ల సుజాతమ్మ



**హొళగుంద,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో సామూహిక వివాహ కార్యక్రమానికి కోట్ల సుజాతమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాలధార శివస్వాముల పూజా కార్యక్రమంలో ఆదిదేవుడు శ్రీ ఈశ్వర స్వామి దేవాలయంలో శివస్వాములు 5జంటలకు సామూహిక వివాహం జరిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిగ్రామంలో ఇలాంటి సామూహిక కార్యక్రమాలు జరగాలని ఇలా జరిగితేనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అలాగే ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు డాక్టర్ తిప్పయ్య,పంపాపతి,ఈరన్న,విష్ణువర్ధన్‌రెడ్డి,రఘుప్రసాద్ రెడ్డి,సవారప్ప,దిడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు జగన్‌కు పాలాభిషేకం - నేడేమి చేస్తారు..

## -వైసీపీ కుహనా న్యాయవాదులారా

**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల మంత్రి బుగ్గర రాజేంద్రనాథ్‌రెడ్డి రాష్ట్రానికి ఏకైక రాజధాని విశాఖ మాత్రమేనని నిన్న చేసిన ప్రకటనను తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పుపట్టారు. కర్నూలు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా లీగల్ అధ్యక్షులు కెయి జగదీష్, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు దాసెట్టి శ్రీనివాసులు, కోడుమూరు ఇన్‌చార్జ్ అకెపోగు ప్రభాకర్ ఈవిషయంపై జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్పందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను ఏమి మాట్లాడితే ఎక్కడ తప్పులు దొర్లుతాయోనని తన మంత్రివర్గ సహచరుడు బుగ్గన చేత మనసులోని మాటను బయటపెట్టించి రాష్ట్రంలో రాజధాని విషయంలో గందరగోళానికి మరోసారి తెరతీశారన్నారు. ఇప్పటికి కూడ ప్యాలెస్ వదలి బయటకు రాని సిఎం తాను ఆడిన మూడు రాజధానుల నాటకంతో ప్రజలను మరోసారి మోసగించారని నిన్నటితో బట్టబయలైందన్నారు. ఒకపక్క రాజధాని అంశం సుప్రీం కోర్టులో ఉంటే కేంద్ర ప్రభుత్వం అమరావతే రాజధాని అంటూ పదే పదే చెబుతుంటే జగన్ మాత్రం విశాఖ రాజధాని అంటూ మభ్యపెట్టె ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు దాసెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ పాలనా వ్యవహారాలు చేతకాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నారని విమర్శించారు. కోడుమూరు ఇన్‌చార్జ్ మాట్లాడుతూ రాష్ట్ర పిట్టకథల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన అధినాయకుడి సూచనల మేరకు విశాఖనే ఏకైక రాజధాని అంటూ మూడు రాజధానుల ప్రస్తావనే లేదని న్యాయరాజధాని అంశం అసలే లేదని తెలపడంతో వారి నిజస్వరూపం బయటపడిందన్నారు. కార్యక్రమంలో నంద్యాల నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్,సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావు చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అల్లిసాహెబ్ స్వామి ఉరుసు

## - కొర్కెలు తీర్చాలంటు భక్తితో ఇసుకను సమర్పించిన భక్తులు

## -మాజీ ఎమ్మెల్యే బీవీ ప్రత్యేక ప్రార్థనలు



**గోనెగండ్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో వెలసిన అల్లిసాహెబ్ స్వామి ఉరుసు బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.హెచ్ కైరవాడి గ్రామస్థులే కాక కర్నూలు,బళ్ళారి,మహబుబ్‌నగర్,ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఉరుసు మహోత్సవంకు హాజరయ్యారు.స్వామి వారి జీవసమాధిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.వందలాది మంది భక్తులు,తమ కొర్కెలను తీర్చాలని భక్తులు స్వామికి ఇష్టమైన ఇసుకను ఎద్దుల బండ్లు,ట్రాక్టర్‌లతో సమర్పించి తమ కొర్కెలను తీర్చాలని వేడుకున్నారు. సాయంత్రం గ్రామంలో ఉచిత నాటకప్రదర్శన నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఏడాది ప్రజలు రైతులు సుఖ సంతోశాలతో ఉండాలని పూజలు నిర్వహించారు.కొర్కెలు తీరిన భక్తులు పెద్ద ఎత్తున స్వామికి ఇష్టమైన ఇసుకను సమర్పించారు.అంతకుముందు స్వామి వారి గుర్రంను గ్రామ పురవీదుల గుండా మేళతాళలతో స్వామి వారి దర్గా వరకు ఊరేగించారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

# అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ఆపాలి

## :- వేదావతి నీటి సాధన సమితి తాలుక నాయకులు జి మహానంది



**ఆలూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ఆపాలని వేదావతి నీటి సాధన సమితి తాలుక నాయకులు గుడిసె మహానంది అన్నారు. బుధవారం ఆలూరు గ్రామ సమీపంలోని బెలగుండయ్య ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో వేదావతి నీటిసాధన సమితి,హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున ఆద్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తాలుక నాయకుడు మహానంది మాట్లాడుతూ త్వరలో జరుగనున్న కర్ణాటక రాష్ట్ర ఎన్నికల్లో లబ్దిపొందాలనే లక్ష్యంతో ఆంధ్ర రాష్ట్రానికి ఎటువంటి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టు అక్రమ నీటి ప్రాజెక్టును తక్షణమే నిలుపుదల చేయాలని వారు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఇటీవల కేంద్రబడ్జెట్‌లో రూ.5300కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంతో రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే ఆలూరు,పత్తికొండ,ఆదోని నియోజకవర్గాలు నిత్యం కరువు కాటకాలు,వలసలు,ఆత్మహత్యలతో నిలయంగా ఉన్న రాయలసీమలోని ప్రాజెక్టులను నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి చూపుతుందన్నారు. ఇంత అన్యాయాన్ని ఒడిగట్టిన బిజెపి ప్రభుత్వం కేవలం అధికారం కోసం ప్రాంతీయ సమస్యలను సృష్టిస్తుందని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యేలు చేసే విధంగా అక్రమ ప్రాజెక్టును నిలుపుదల చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని పెద్దఎత్తున చేపడతామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్‌లు హత్తిబెళగల్ ఈరన్న,తుంబళబీడు వెంకటేష్‌లు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన వేదావతి నీటి సామర్థ్యాన్ని 3టిఎంసిల నుండి 8టిఎంసిలుగా పెంచి ఆలూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. బసాపురం ఈరన్న,లక్ష్మీనారాయ ణ,పెద్దహ్యాట,వీరభద్ర, కురువప్ప,వీరేష్,నగరూరు చంద్ర, లింగప్ప,చిన్నరంగయ్య,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైన్సు ఎగ్జిబిషన్‌లో ప్రగతి విద్యార్థులు ప్రతిభ



**కోవెలకుంట్ల,పిబ్రవరి 15,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాఓ జరిగిన సైన్సు ఎగ్జిబిషన్‌లో కోవెలకుంట్ల ప్రగతి పబ్లిక్ స్కూలు విద్యార్థులు ప్రతిబ కనబరచారని కరస్పాడెంట్ యస్‌ఎఉ గఫూరు చెప్పారు. ఈనెల 14వ తేదిన నంద్యాలోని ఎటియల్ విభాగములో జరిగిన సైన్సు ఎగ్జిబిషన పాల్గోన్న ప్రగతి విద్యార్థులు చరణ్, మాబువుశేనిలు ప్రదర్శించిన నమూనాలు ప్రదమ స్థానము నిలువగా వారికి అవార్డు లబించిందని చెప్పారు.

# ఘనంగా నూరే మహమ్మద్ ఉరుసు



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో వెలసిన హజరత్ సయ్యద్ నూరే మహమ్మద్ ఖాద్రియా ఉరుసు బుధవారం ఘనంగా జరిగింది. దర్గా నిర్వాహకులు వలి దూద్ పీరా స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉరుసు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గుర్రపు సవారి,రాత్రి మంజుర్ జానీ బొంబాయి నిర్వహించారు. స్వామి వారిని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు,వైసిపి యువ నాయకుడు మనోజ్‌రెడ్డిలు దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

# చెరుకులపాడు శివాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో గల శివాలయంలో బుధవారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.శివదీక్షలు బూనిన ఎమ్మెల్యే తనయుడు కంగాటి రాంమోహన్‌రెడ్డి,ప్రదీప్‌కుమార్‌రెడ్డి కుమారులు కంగాటి వంశీధర్‌రెడ్డిలకు పూలమాలలు వేసి ఇరుముడి పూజలు చేశారు.ఇరుముడి కట్టుకున్న వారిని వారి కుటుంబసభ్యులు కలిసి పూలమాలలు వేసి శ్రీశైలం క్షేత్రానికి క్షేమంగా వెళ్లి తిరిగి రావాలని ఆ పరమేశ్వరున్ని కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌రెడ్డి,కంగాటి వాసంతమ్మ,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,బూరుగల సర్పంచ్ భువనేశ్వరి,కంగాటి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముసలిమడుగులో తీవ్ర నీటి ఎద్దడి



**కొత్తపల్లి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** వేసవి కాలం ప్రారంభంలోనే మండల పరిధిలోని అనేక గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ముసలిమడుగు గ్రామంలో చెడిపోయిన బోరింగ్‌ల వద్ద గ్రామస్తులు ఖాళీ బిందెలు వంతుల వారిగా పెట్టి నిరసన తెలిపారు. గ్రామానికి నీటి సరఫర చేసే బావి గోడ కూలి పడిపోయయి పూడికగా తయారు అయ్యి నీటి ఎద్దడి ఏర్పడింది. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని, అంతేకాక గ్రామంలో బోరింగ్‌లు చెడిపోయిన ఎవరు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించక పోతే ఆంధోళన తీవ్రతరం చేస్తామని స్తానికులు హెచ్చరించారు.

# గూడ్సు రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నంద్యాల రైల్వేస్టేషన్‌లో గోరంట్ల కృష్ణమూర్తి (58) అనే వ్యక్తి గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అబ్దుల్ జలీల్ తెలిపారు. మృతుడిది గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామమని కృష్ణమూర్తి 12సంవత్సరాల క్రితం ఆర్మీలో పనిచేస్తూ పదవీ విరమణ పొందాడని తెలిపారు. ప్రస్తుతం కృష్ణమూర్తి తన కుటుంబం నుంచి దూరంగా ఉంటున్నాడని నంద్యాల పరిసర ప్రాంతాల్లో, పుణ్యక్షేత్రాలల్లో ఒంటరిగా తిరుగుతూ ఉంటాడని తెలిపారు. కృష్ణమూర్తి భార్యాపిల్లలు లేరని ఒంటరిగా ఉండడం ఇష్టం లేక జీవితంపై విరక్తి చెంది బుధవారం ఉదయం రైల్వేస్టేషన్‌లోని గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. ఈమేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్సై అబ్దుల్ జలీల్ తెలిపారు.

# సేంద్రీయ ఎరువులు వాడితే అదిక దిగుబడులు



**డబ్బుగోవిందిన్నె(కోవెలకుంట్ల),పిబ్రవరి 15,ప్రభాతవార్త :** రైతులు నిరంతము రసాయ ఎరువులు వాడటము వల్ల పొలాలు నిసారవంతము అవతున్నాయని అదే సేంద్రీయ ఎరువులు వాడితే పొలం సారవంతమై దిగుబడుల కూడ పెరుగుతాయని దొర్నిపాడు ఎఓ శ్రీకృష్ణ చెప్పారు. బుదవారము దొర్నిపాడు మండలంలోని డబ్బు గోవిందిన్నె గ్రామంలో ఎఓ శ్రీకృష్ణ రైతలతో కలసి పొలం బడి కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా పలువురు రైతులు ఇటీవల రబీలో శనగ పంటసాగు చేయగా వైరస్ ప్రభావముతో పంట మొత్తం నాశనము అయిందని దీనిక నివారణ ఏమిటి ఎఓను ప్రశ్నించారు. ఈసందర్భముగా అయన వారికి సమాదానముగా ప్రతి ఏడాది ఒకే పైరు వేయడము వల్ల కూడా పొలంలో మేలు చేయు కీటకాలు నశించి పోయి కీడు చేయు కీటకాలు ఉత్పత్తి అదికమై పొలంలో వైరస్ ప్రబావము ఎక్కువ కావడముతో పంట దిగుబడి తగ్గి పోవడమే కాకుండా కొన్ని పొలాల్లో పంట పూర్తి దెబ్బతిన్నదని చెప్పారు. అందువల్ల పంట మార్పుడితో పాటు సేంద్రీయ ఎరువుల వాడకము అవాటు చేసుకోవాలని చెప్పారు.

# 40 నిమిషాల్లో ముగిసిన మండల సర్వసభ్య సమావేశం




**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిపి సువర్ణమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం కేవలం 40నిమిషాల్లో ముగించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అములులోకి రావడంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా ఎన్నికల కమీషన్ జారీ చేసిన ఉత్తర్వులను ఎంపిడిఓ సభ్యులకు వివరించారు. సమావేశంలో ఆయా శాఖల ప్రగతి నివేధికలు, సభ్యులు అడిగే ప్రశ్నలకు అధికారులు చెప్పాల్సి వుండగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాటికి పుల్‌స్టాప్ పెట్టారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని అన్ని శాఖల అధికారులు సభ్యులను కోరారు. అయితే సర్పంచ్‌లు ఎంపిటిసీ సభ్యులు గ్రామాల్లోని సమస్యలపై పెదవి విప్పలేదు. ఎన్నికల నిభందనలను అతిక్రమించకుండా అధికారులు సమావేశం నిర్వహించి మమ అని అనిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మంజులావాణి,వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి, ఇంజనీర్లు ఎఈ బషీర్,నాగేంద్ర, శ్రీనాథ్,ఏఓ కృష్ణారెడ్డి,పశువైద్యాధికారి పావనిరెడ్డి, డిప్యూటీ తహాశీల్థార్ నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, ఏపిఎం అంబమ్మ, ఏపిఓ గౌరీబాయి,పిహెచ్‌ఎన్ భ్రమరాంబ,,ఉధ్యాన వన శాఖాధికారిని తేజ్వసిని,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ, కెసి కెనాల్ ఏఈ శ్రీనివాస నాయక్, సర్పంచ్‌లు, ఎంపిటిసీ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.